“మనిషి ఖర్చు చేసే దీనార్లలో ఉత్తమమైన దీనార్ ఏది అంటే అతడు తన కుటుంబము పై ఖర్చు చేసినది; తరువాత అల్లాహ్ మార్గములో తన పశువులపై ఖర్చు చేసే దీనార్; తరువాత అల్లాహ్ మార్గములో తన సహచరులపై ఖర్చు చేసే దీనార్

సౌబాన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “మనిషి ఖర్చు చేసే దీనార్లలో ఉత్తమమైన దీనార్ ఏది అంటే అతడు తన
కుటుంబము పై ఖర్చు చేసినది; తరువాత అల్లాహ్ మార్గములో తన పశువులపై ఖర్చు చేసే దీనార్; తరువాత అల్లాహ్ మార్గములో తన సహచరులపై ఖర్చు చేసే దీనార్. అబూ ఖిలాబహ్ (హదీసు ఉల్లేఖకులలో ఒకరు) ఇలా అన్నారు: “ఆయన కుటుంబము (పై ఖర్చు చేయుట) తో మొదలు పెట్టినారు”, తరువాత అబూ ఖిలాబహ్ ఇంకా ఇలా అన్నారు: “తన కుటుంబములోని చిన్న పిల్లల కోసం ఖర్చు చేసే వ్యక్తి కంటే గొప్ప ప్రతిఫలం ఎవరికి ఉంటుంది? తద్వారా అతడు వారిని కాపాడుతాడు (కోరికల నుండి కాపాడతాడు) మరియు దాని వల్ల అల్లాహ్ వారికి లాభం చేకూరుస్తాడు మరియు వారిని సంపన్నులుగా చేస్తాడు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్చు చేయడం యొక్క వివిధ రూపాలను గురించి వివరిస్తున్నారు. మనం ఖర్చు చేసేటపుడు, ఖర్చు చేసే అంశాల ప్రాధాన్యతలో విభేదిస్తే, అన్నింటి కంటే ముందు విధిగా ఖర్చు చేయవలసిన అంశాల ప్రాధాన్యతా క్రమాన్ని అనుసరించాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అదే విధంగా అంశాల ప్రాధాన్యతా క్రమంలో వాటిని అమర్చినారు. ఎవరిపై ఖర్చు చేయుట తనపై విధిగా ఉన్నదో, వారి కొరకు ఖర్చు చేయబడిన ధనం, సంపద ఒక ముస్లింకు అత్యంత ప్రతిఫలదాయకమైనది. ఉదాహరణకు: భార్య, పిల్లలు మొదలైనవారు. తరువాత, అల్లాహ్ మార్గములో ధర్మయుద్ధము కొరకు తయారు చేయబడిన వాహనము (జంతువు, ఒంటే, గుర్రము మొ.) పై ఖర్చు చేయుట. తరువాత అల్లాహ్ మార్గములో జిహాద్ (ధర్మయుద్ధము) చేయుచున్న స్నేహితులు మరియు సహచరులపై ఖర్చుచేయుట.

http://sunnah.global/hadeeth/te/show/3267